# పాలేరులో యువ ఓటర్లదే హవా





కూసుమంచి: తొలిసారి ఓటు వినియోగించుకున్న యువత, చింతకాని: నాగులవంచ, రామకృష్ణాపురంలో బారులు తీరిన ఓటర్లు

కూసుమంచి, డిసెంబర్ 1: పాలేరు నియోజవర్గంలో తుది ఓటర్ల జాబితా ప్రకారం యువ ఓటర్లు 27.50 శాతం ఉన్నారు. 39 వేల మందికిపైగా కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈసారి ఎన్నికల్లో అధికంగా యూత్ ఓటర్లు ఉన్నాయి. గురువారం జరిగిన పోలింగ్‌లో అధికంగా యువతే పాల్గొన్నారు. జిల్లాలోనే అత్యధికంగా 65వేల మంది యువ ఓటర్లు గల పాలేరు నియోజకవర్గంగా ఉంది. మొత్తం ఓటర్లలో 65వేల మంది యువ ఓటర్లు ఉన్నారు. పాలేరులో 27.50 శాతం మంది యూత్ ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. నాలుగు మండలాల్లో యువ ఓటర్లు పోలింగ్ సమయంలో ఎక్కంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో నియోజవకర్గ ఫలితాలపై యువ ఓటర్ల ముద్ర పడనుంది.

**పాలేరులో 90.91 శాతం పోలింగ్**

కూసుమంచి, డిసెంబర్ 1: గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా పాలేరు నియోజవకర్గం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుని మరోసారి కార్డు సృష్టించారు. గత ఎన్నికల్లో పాలేరులోనే అత్యధికంగా 92.05 శాతం పోలింగ్ నమోదు కాగా ఈ సారి కూడా 90.91 శాతం పోలింగ్ నమోదై అత్యధికంగా పోలింగ్ నమోదైన నియోజకవర్గంగా ప్రథమంగా నిలిచింది.

**గతం కంటే తగ్గిన పోలింగ్ శాతం..**

2018 ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 2,08,659 మంది ఉండగా వారిలో 1,92,164 మంది ఓటు హక్కు వినియోగించుకోని 92.05 శాతం పోలింగ్ నమోదైంది. 2023 ఎన్నికల్లో 2,36,287 మంది ఓటర్లకు గాను 2,14,810 మంది ఓటు హక్కు వినియోగించుకొని 90.91 శాతం పొలింగ్ నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికల కంటే 1.14 శాతం పోలింగ్ తగ్గింది. అయినప్పటికీ మ్మడి జిల్లాలో పాలేరు పోలింగ్ పర్సటేజ్‌లో ప్రథమంగానే నిలిచింది.

**గ్రామాల్లో పోలింగ్ ...**

కూసుమంచిలో 40,38 మంది ఓటర్లకు గాను 34,32 మంది ఓటర్లుటు హక్కు వినయోగించుకొని 84శాతం పోలింగ్ నయోదు అయింది. నేలకొండపల్లి టౌన్‌లో 6,788మంది ఓటర్లకుగాను 5,970 మంది ఓటు హక్కు వినయోగించుకొని 87.94 శాతం పోలింగ్ నమోదైంది. తిరుమలాయపాలెం పిండిప్రోలులో 3,085 మంది ఓటర్లకుగాను 2,808 మంది ఓటు హక్కు వినియోగించుకొని 91 శాతం పోలింగ్ నమోదైంది.రాజేశ్వరపురంలో 2,489 మంది ఓటర్లకు గాను 2,302 మంది ఓటు హక్కు వినియోగించుకొని 92.48 శాతం పోలింగ్ నమోదైంది. చెరువుమాధారంలో 4,001 ఓటుకు గాను 3,705 ఓటుల పోల్ అయ్యి 92 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం ఎంవీ పాలెంలో 3,687 ఓట్లు ఉండగా అందులో 3,252 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకొని 88 శాతం పోలింగ్ నమోదైంది. పెద్దతండాలో 4,936 ఓట్లకు గాను 3,579 మంది ఓటు హక్కు వినియోగించుకొని 72శాతం పోలింగ్ నమోదైంది. నేలకొండపల్లి మండలం చెరువు మాధారంలో 4,001 ఓటుకు గాను 3,705 ఓట్లు పోల్ అయ్యా 92 శాతం పోలింగ్ నమోదైంది.

**మధిరలో 87.83 శాతం పోలింగ్**

మధిర, డిసెంబర్1: గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలోని 268 పోలింగ్ కేంద్రాల్లో 2,21,326 మంది ఓటర్లు ఉండగా వారిలో 1,94,386 మంది ఓటర్లు వారి ఓటుహక్కును వినియోగించుకున్నారని మధిర అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి జీ గణేశ్ తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1,07,111 మంది పురుషులు ఉండగా వీరిలో 95,406 మంది, 1,14,206 మంది మహిళలు ఉండగా వీరిలో 98,976 మంది, ఇతరులు 9 మందికి గాను నలుగురు ఓటుహక్కును వినియోగించుకోగా నియోజకవర్గ వ్యాప్తంగా 87.83 శాతం పోలింగ్ నమోదైందని పేర్కొన్నారు. ముదిగొండ మండలంలో 48,158 మంది ఓటర్లకు గాను 42,620 మంది ఓటర్లు ఓటును వినియోగించుకొని 88.50 శాతం, చింతకాని మండలంలో 41,057 ఓటర్లు ఉండగా 37,440 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకొని 91.10 శాతం, బోనకల్లు మండలంలో 35,835 ఓటర్లకు గాను 31,968 పోలై 89.21 శాతం, మధిర 56,669 ఓటర్లకు గాను 47,506 మంది ఓటుహక్కును వినియోగించుకొని 83.83 శాతం, ఎర్రుపాలెం మండలంలో 39,608 మంది ఓటర్లకు గాను 34,888 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకొని 88.08 శాతం పోలింగ్ నమోదైనట్లు పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నియోజకవర్గంలో అక్కడకక్కడ పోలింగ్ ఆలస్యం కావడం వల్ల ఓటర్లు ఓటుహక్కుకు వినియోగించుకున్నారు.

**ఎర్రుపాలోంలో 88.08 శాతం పోలింగ్**

ఎర్రుపాలెం, డిసెంబర్1: గురువారం జరిగిన పోలింగ్‌లో 88.08 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం 39,608 ఓటర్లు ఉండగా వీరిలో 19,411 పురుషులకు గాను 17,402 మంది, 20,196 మహిళలకు గాను 17,486 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మొత్తం 39,608 మంది ఓటర్లకు గాను 34,888 మంది తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు.

**చింతకానిలో 91.10శాతం నమోదు**

చింతకాని, డిసెంబర్ 1: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గురువారం జరిగిన ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలంలో 91.10శాతంగా ఓటు నమోదైంది. మండలంలోని 26 గ్రామాల్లో ఏర్పాటు చేసిన 49 పోలింగ్ బూత్‌లో ఓటర్లు అధిక సంఖ్యలో ఓట్లు వేశారు. కొన్ని గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లలో రాత్రి 8గంటల వరకు ఓటర్లు బారులు ఉండి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

## సమాజం నుంచి ఎయిడ్స్‌ను తరిమేద్దాం


### మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్



పాతర్లపాడులో ఎయిడ్స్ నిర్మూలించాలంటూ ప్రతిజ్ఞ చేయిస్తున్న డాక్టర్ అల్తాఫ్

చింతకాని, డిసెంబర్ 1: సమాజం నుంచి ఎయిడ్స్ భూతాన్ని తరిమేద్దామని మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ అన్నారు. శుక్రవారం చింతకానిలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అవగాహనతో ఎయిడ్స్‌ను అరికట్టవచ్చని, ఎయిడ్స్ సోకిన వారికి, ఎయిడ్స్ రూపుమాపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అనేక పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. ని ఆయన తెలిపారు. పల్లె దావఖానాల పరిధిలో వైద్యులు గ్రామస్తులతో కలసి అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో పల్లెదావాఖాన వైద్యులు, ఏఎన్ఎంలు, పీహెచ్‌సీ, అంగన్‌వాడీ, అశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని వైద్యాధికారిగా అల్తాఫ్



చింతకాని, డిసెంబర్ 1: చింతకాని మండల వైద్యాధికారిగా డాక్టర్ అల్తాఫ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తల్లాడ పీహెచ్‌సీ డాక్టర్‌గా పనిచేస్తూ చింతకానికి బదిలీ అయ్యారు. ఇప్పటివరకు చింతకాని పీహెచ్‌సీ డాక్టర్‌గా పనిచేసిన తోళ్ల వెంకటేశ్వర్లు కరీంనగర్ వైద్యకళాశాలలో పీజీలో సీటు రావడంతో వెళ్లారు. డాక్టర్ అల్తాఫ్‌ను పీహెచ్‌సీ కార్యాలయ సిబ్బంది కలసి అభినంధించారు.

## బీఆర్ఎస్ శ్రేణులకు, ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు



బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాంబశివరావు

ఎర్రుపాలెం, డిసెంబర్1: బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోసం అత్యధిక సంఖ్యలో పోలింగ్ చేయించిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు, బీఆర్ఎస్ కుటుంబసభ్యులకు, ఓటు వేసిన ఓటర్లకు ప్రతిఒక్కరికీ పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు. మండలంలో ప్రజలు అధిక సంఖ్యలో కారు గుర్తుపై ఓటు వేశారని, కమలరాజు అత్యధికసంఖ్యలో ఓట్లు సాధించి విజయం సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. మధిర గడ్డపై గులాబిజెండా ఎగురబోతుందని తెలిపారు.

## సమాజ సేవకులు కొండయ్య దంపతులకు సన్మానం



కొండయ్య దంపతులను సన్మానిస్తున్న సేవాసమితి సభ్యులు

మధిర, డిసెంబర్ 1: మధిర సేవాసమితి అధ్యక్షుడు పల్లపోతు ప్రసాదరావు ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సమాజ సేవకులు, హెల్త్‌సూపర్‌వైజర్ లంకా కొండయ్య, సంధ్యారాణి దంపతులను సత్కరించారు. లంకా కొండ య్య తమ వృత్తిలో జానపద పాటలతో, పట్టణ, పల్లెల్లో ప్రతిఒక్కరికీ ఎయిడ్స్ పట్ల అవగాహన పరుస్తున్నారు. ఎయిడ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు, తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై ప్రజలను చైతన్యపరుస్తూ సమాజానికి ఎంతో మేలు చేస్తున్నారని తెలిపారు. వ్యాధి అరికట్టడంలో తోడ్పాటు అందిస్తున్న లంకా కొండయ్యను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మధిర సేవాసమితి సభ్యులు పల్లపోతు ప్రసాదరావు, కోమటిడి శ్రీనివాసరావు, మిర్యాల కాశీవిశ్వేశ్వరరావు, వందనపు శ్రీనివాసరావు, యర్రా లక్ష్మణ్, షేక్ జహంగీర్, కోమటి సుధాకర్, దూపుగుంట్ల లక్ష్మీనారాయణ, దొడ్డా వెంకటనారాయణ పాల్గొన్నారు.

## చెట్లను నరుకుతున్నా పట్టించుకోని అధికారులు

బోనకల్లు, డిసెంబర్1: రియల్‌ఎస్టేట్ వ్యాపారులు రోడ్ల వెంట ఉన్న పెద్దపెద్ద వృక్షాలను ధ్వంసం చేస్తున్నా ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని జానకీపురం గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాల్లో బోనకల్లు, మధిర ప్రధాన రోడ్డు మార్గంలో ఓ రియల్‌ఎస్టేట్ వ్యాపారి ఓ వెంచర్‌ను వేశాడు. దీనిలో భాగంగానే వెంచర్‌లో ప్రధానమైన ఆర్ అండ్‌బీ రోడ్డుకు రావాలంటే వారు వేసిన వెంచర్ రోడ్డు మార్గానికి మర్రివృక్షం అడ్డంగా ఉంది. రియల్‌ఎస్టేట్ నిర్వాహకులు ఆ చెట్టుకు నిప్పంటించి పెద్ద వృక్షాన్ని నేల కూల్చాడని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత చేస్తున్నా ఆర్అండ్‌బీ అధికారులు మాత్రం పట్టించుకోలేదన్నారు. వెంచర్ వేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616